అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
మంగళవారం 02 మే 2023

ఆర్జీయూకేటీ యూనివర్సిటీ వద్ద నిరసన

బాసర : ఆర్జీయూకేటీ యూనివర్సిటీ వద్ద సోమవారం మే డేను పురస్కరించుకొని సిఐటియు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా కార్మికులతో కలిసి సిఐటియు నాయకులు యూనివర్సిటీ గేటు బయట జెండా ఆవిష్కరణ చేసేందుకు సిద్ధమయ్యారు. యూనివర్సిటీ సీఐ రవీందర్ నాయక్ ఆదేశాలతో యూనివర్సిటీ సెక్యూరిటీ గార్డులు జెండా ఆవిష్కరణను అడ్డుకున్నారు. యూనివర్సిటీ వీసి అనుమతి తీసుకోవాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. సీఐ మాటలకు నిరసనగా సిఐటియు నాయకులు నూతన్ కుమార్, గైని మురళీమోహన్ యూనివర్సిటీ ప్రధాన గేటు బయట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల ప్రాణత్యాగం రోజు మేడేను జరుపుకోకుండా అడ్డుపడిన యూనివర్సిటీ సిఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సదర్‌మాట్ ఆయకట్టుకు నీరు నిలిపివేత

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

సదర్‌మాట్ ఆయకట్టుకు అధికారులు సోమవారం నీటి సరఫరాను నిలిపేశారు. రబీ వరి పంట చేతికందే సమయం రావడంతో కెనాల్ గేట్లను మూసేశారు. నీటి విడుదలను నిలిపేసినప్పటికీ కెనాల్‌లో మరో రెండ్రోజుల వరకు రెండు మూడు అడుగుల ప్రవాహం ఉంటుంది. రబీ పంట కాలానికి గడిచిన జనవరి రెండవ వారంలో నీటిపారుదల శాఖ అధికారులు నీరు విడుదల చేశారు. ఈ క్రమంలో 14600 ఎకారాల సాగు విస్తీర్ణం ఉన్న ఆయకట్టులో రైతులు వరి, మొక్కజొన్న, నువ్వు పంటలను సాగు చేశారు. 105 రోజులు నిరంతరాయంగా సాగునీరు వదలడంతో ఈ సారి పూర్తిస్థాయి ఆయకట్టు సాగైంది. నువ్వు మొక్కజొన్న పంట ఎండు దశలో ఉండగా, వరి కోత దశలో ఉంది. సదరు పంటలకు నీటి తడుల సమయం పూర్తవడంతో అధికారులు ఆయకట్టుకు నీటి విడదలను నిలిపేశారు. చివరి తడి అవసరమైన రైతులు తేరుకొని ఈ రెండ్రోజుల్లో చివరి తడి పంటకు అందించుకోవాలి.

సమస్యపై సమరం..హక్కులపై గళం..!

- నినదించిన కార్మికలోకం
- కార్మిక చట్టాల పకడ్బందీ అమలుకు డిమాండ్
- ఊరు..వాడల్లో రెపరెపలాడిన ఎర్రజెండాలు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా మే డే వేడుకలు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

సమస్యలపై సమరం చేద్దాం..హక్కులపై గళమెత్తుతూ వాటి పరిష్కారమే ధ్యేయంగా పోరాడుదామని కార్మిక సంఘాలు నినదించాయి. కార్మికులకు ఎక్కడ సమస్య తలెత్తితే..అక్కడ పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాయి. మే డే వేడుకలు సోమవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. గ్రామాలు, పట్టణాలు, వివిధ పరిశ్రమల్లో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. వామపక్ష పార్టీలతో పాటు వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. ఆయా పార్టీలు, సంఘాల బాధ్యులు కార్యాలయాలు, సంఘ భవనాల్లో ఎర్రజెండాలను ఎగురవేశారు. మేడే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కార్మికుల హక్కుల కోసం.. కార్మిక చట్టాలు సమర్థవంతంగా అమలు చేయడం కోసం మరింత పోరాటం సాగించాలని స్పష్టం చేశారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై మండిపాటు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘాల నాయకులు మండిపడ్డారు. కార్మిక చట్టాల స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించడం వంటి చర్యలను నిలిపివేయాలని స్పష్టం చేశారు. ఇది వరకు ఎనిమిది గంటల పని దినం ఉండగా.. కేంద్రం ఇటీవల దీనిని 12గంటలకు పెంచుతూ చట్టం తీసుకొచ్చింది. తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని, మేడే స్ఫూర్తితో సాధించిన 8గంటల పని విధానాన్నే కొనసాగించాలని పేర్కొన్నారు. కనీస వేతనాలు అమలు చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం, ఉపాధి కల్పన రంగాలు మెరుగుపర్చడం..స్కీంలను బలోపేతం చేయడం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రెపరెపలాడిన ఎర్రజెండాలు..!

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఆయా వామపక్ష పార్టీల కార్యాలయాలు, సంఘాల భవనాల వద్ద బాధ్యులు ఎర్రజెండాలను ఎగురవేశారు. సీపీఐ(ఎం), సీపీఐ, సీఐటీయూ,ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి..పోరాడితే పోయేదేమీ లేదు..బానిస సంకెళ్ల తప్ప.. మే డే వర్ధిల్లాలి..ఎర్రజెండా వర్ధిల్లాలి అనే నినాదాలు చేయడంతో పాటు కార్మిక ఉద్యమ అమరవీరులకు జోహార్లు అంటూ నినదించారు. మేడే స్ఫూర్తితో హక్కులు, చట్టాల అమలు కోసం పోరాడుదామని ప్రతినబూనారు. ఊరూరా..వార్డుల్లో కార్మికులు ఎర్రజెండాలను ఎగురవేసి నినాదాలు చేశారు.

ఆదిలాబాద్‌టౌన్ : అంతర్జాతీయ కార్మిక హక్కుల దినోత్సవం మేడే ఉత్సవాలను సిఐటియు ఆధ్వర్యంలో రిమ్స్, సీడబ్ల్యూసీ గోదాం, వ్యవసాయ పరిశోధన కేంద్రం, ఆర్టీసీ డిపోలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ అనేక పోరాటాలు, త్యాగాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం సవరణలు చేస్తూ 4 లేబర్ కోడ్‌లుగా తీసుకొచ్చి హక్కులను నిర్వీర్యం చేసిందన్నారు. 8 గంటల పనిదినాన్ని 12 గంటలకు పెంచి చట్టబద్ధం చేసి కార్మికులను మళ్లీ వేతన బానిసత్వంలోకి నెడుతూ వెట్టిచాకిరీ చేయించేలా చేస్తుందన్నారు. మరోవైపు స్కీమ్‌లను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం షెడ్యూల్డ్ పరిశ్రమల వేతన సవరణ జీవోలను విడుదల చేయడం లేదన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సమ్మెలో ఉన్న ఐకేపీ, విఓఏ పంచాయతీ కార్యదర్శుల సమస్యల్ని పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెర్క దేవిదాస్, జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లయ్య, నాయకులు అక్రమ్ ఖాన్, ఎం. భీంరావు, పార్వతి, సుమన్‌తాయి, ఎస్కె దస్తగిర్, శంభాజీ గంగయ్య, శరత్ ఆశన్న, అశోక్, ఎస్‌డబ్ల్యూఎఫ్ మాజీ కార్యదర్శి రాంచందర్, దుర్గా ప్రసాద్, శ్రీకాంత్, రాంజీ రమేష్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

మేడే వేడుకలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. రిమ్స్, మున్సిపల్ కార్యాలయం, శివాజీ చౌక్ ఆటో స్టాండ్ తదితర ప్రాంతాలలో ఏఐటీయూసీ నాయకులు జెండాలు



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయం ముందు మేడే ఉత్సవాలు

ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నేతాజీ చౌక్‌లో సభను నిర్వహించారు. కార్మికుల వేతన సమస్యపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని నాయకులు మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు విలాస్, సిర్ర దేవేందర్, కుంటాల రాములు, రాజు పాల్గొన్నారు.

బోథ్ : మండల కేంద్రంతోపాటు సోనాల గ్రామంలో కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఎగరవేశారు. వివిధ గ్రామాలలో తాపీ మేస్త్రీ, బీడీ కార్మికులు సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, నాయకులు గోదావరి, బోథ్ సర్పంచ్ సురేందర్ యాదవ్, అధ్యక్షుడు మల్యాల రాజేశ్వర్, సంఘం సభ్యులు సంతోష్, గణేష్, యు.సురేష్, చిట్టి గంగయ్య సోలంకి సత్యనారాయణ, రాజు పాల్గొన్నారు.

ఖానాపూర్ : పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మే డే ఉత్సవాలను సీపీఐ-ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ విశ్రాంతి భవనం వద్ద జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలను తిప్పికొట్టాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని, సామాజిక భద్రత, పని గంటల తగ్గింపు కోసం పోరాడాలని తెలిపారు. కార్యక్రమంలో కుడ్మెత సీతారాం, సూర నర్సయ్య, సూర పెద్ద నర్సయ్య, మున్వర్ అలీ, వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం కుమురం భీం చౌరస్తా వద్ద, మార్కెట్ యార్డ్ వద్ద, లారీ అడ్డ వద్ద, బస్టాండ్ వద్ద ఎర్రజెండాలు ఎగురవేశారు.

సిరికొండ : మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో మే డే వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఆలాం జెండావిష్కరణ చేశారు. కార్మికుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఓరగంటి పెంటన్న, తోకల చందు, బియ్యాల మల్లేష్, గుగ్గిల్ల గణేష్, సంటి పోశన్న, నర్సిములు పాల్గొన్నారు.

నార్నూర్ : అంగన్వాడీలతో పాటు వివిధ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అంగన్వాడీలు పంచపూల, పంచశీలా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సిఐటియు ఆధ్వర్యంలో మే డే జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు సుజాత, కవిత, స్యామక, దేవిక, జ్యోతి, ఏఐటియుసి మండల కార్యదర్శి ఝాడే నాందేవ్, మధ్యాహ్న భోజనం కార్మికులు తాయబాయి, జైతుబాయి, సులోచన, తులసిబాయి, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కార్మికులు ఉన్నారు.



బోథ్


ఖానాపూర్



నార్నూర్

నాల్గో రోజుకు పంచాయతీ కార్యదర్శుల సమ్మె

- ఎంపీ సోయం బాపురావు, సర్పంచుల మద్దతు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. కలెక్టర్ కార్యాలయం ముందర జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాలుగవ రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ నాలుగేళ్ల పూర్తయినా ఉద్యోగ భద్రత విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, గత్యంతర లేక సమ్మెబాట పట్టామని వివరించారు.

సమ్మెకు ఎంపీ మద్దతు

సమ్మెకు ఎంపీ సోయం బాపురావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయబద్ధమైన పోరాటానికి పార్టీ మద్దతు తెలుపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేదాకా పోరాటాన్ని ఆపవద్దని విజ్ఞప్తి చేశారు. రెగ్యులరైజ్ ఉత్తర్వులు జారీ చేయాలని దాదాపు 40 నుండి 50 మంది ఆత్మహత్య చేసుకున్నారని, వారి కుటుంబాలను కూడా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమ్మెకు సర్పంచుల మద్దతు

కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు పలువురు సర్పంచులు మద్దతు తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ మండలం సంఘం సభ్యులు సిడాం లక్ష్మణ్, కుమ్ర వంసత్, కొడప మాధవ్‌రావు, పెందూర్ విలాస్, ఆత్రం యాదవ్‌రావు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వేసవి శిబిరాలు ప్రారంభం



నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంతో పాటు 8ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. వివిధ గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రారంభించారు. చించోలి(బి), బీరవెల్లి, జామ్, ధని, స్వర్ణ, కౌట్ల(బి), మలక్‌చించోలి గ్రామాల్లో వేసవి శిబిరాలు ఏర్పాటు చేశారు. మే 1నుండి 31 వరకు ఉదయం 7గంటల నుండి 11 గంటల వరకు వివిధ రకాల ఆటలు, వెనుక బడిన విద్యార్థులకు అభ్యాసన కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదన్, ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుల ప్రాణత్యాగమే తెలంగాణ : ఎమ్మెల్సీ గంగాధర్



నవతెలంగాణ-బేల

ఎంతో మంది యువకుల త్యాగమే నేటి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అని ఆదిలాబాద్ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు కేసీఆర్ అన్ని జిల్లాలలో పర్యటించి అవగాహన కల్పించారని తెలిపారు. రాష్ట్రం సాధనలో యువకుల ప్రాణాలతో పాటు తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. ఆ పథకాలకు జాతీయ స్థాయిలో బిజెపి ప్రభుత్వమే ఆవార్డులు ఇస్తుంటే ఇక్కడి నాయకులు మాత్రం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్దన్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రావుత్ మనోహర్, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వట్టిపెల్లి ఇంద్రశేఖర్, మండల బిఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రె, సతీష్ పవార్, కళ్లెం ప్రమోద్‌రెడ్డి, జక్కుల మధుకర్, దేవన్న, మంగేష్ ఠాక్రె, సునీల్ గోడం, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏల డిమాండ్లు పరిష్కరించాలి



నవతెలంగాణ- లక్ష్మణచాంద

ఐకేపీ వీఓఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో చేపట్టిన నిరవదిక దీక్షను ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. వేతనం అమలు చేసి, ఆరోగ్య భీమా, యూనిఫాంలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వీఓఏల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వీఓఏ లు, సర్పంచ్ ముత్యం రెడ్డి, గాండ్ల చిన్నయ్య, పోశెట్టి, శ్రీధర్ రెడ్డి, నర్సారెడ్డి, భాస్కర్ రెడ్డి, నవీన్ రెడ్డి, రంజిత్, గంగాధర్,గోవర్దన్, అనిల్, శనిగరపు సాయన్న పాల్గొన్నారు.

తాంసి: ప్రభుత్వం ఐకేపీ వీఓఓల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న అన్నారు. మండల కేంద్రంలో ఐకేపీ వీఓఏలు చేపట్టిన నిరవధిక దీక్షకు సోమవారం మద్దతు తెలిపి మాట్లాడారు. వీవోఏలను ఉద్యోగులుగా గుర్తించి రూ.26 వేల జీతం ఇవ్వాలని,కనీస భీమా సౌకర్యం,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఇన్ని రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేయడం సరికాదని పేర్కొన్నారు. ముందుగా కార్యాలయ ఆవరణలో మే డే సందర్భంగా జెండావిష్కరణ చేశారు. వీవోఏలు రాజ్ కుమార్,మంజుల, కొత్మాబాయి,రాజు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు : సమస్యల సాధన కోసం కొన్ని రోజులుగా నిరవధిక దీక్షలు చేపడుతున్న ఐకేపీ వీఓఏలకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. సోమవారం దీక్షా శిబిరానికి వెళ్లిన నాయకులు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేతుల మంజూల, కళావతి, రమణ, ధనలక్ష్మీ మంత్రిస్వామి, చిన్నన్న కాడె రామన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దు

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని సకాలంలో తూకం చేయాలని ఎమ్మెల్యే రేఖానాయక్ తెలిపారు. సోమవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. తమ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతు శ్రేయస్సును కోరేదన్నారు. మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం తేమ లేకుండా ఆరబెట్టుకొని తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, వైస్ చైర్మెన్ ఖలీల్, సీఈఓ ఆశన్న నాయకులు వెంకాగౌడ్, రాముానాయక్, పుప్పాల శంకర్, కామోజి శ్రీనివాస్, కావలి సంతోష్, గుగ్గిళ్ల రాజేందర్, గోరికర్ రాజు పాల్గొన్నారు.

పెందూర్ వంశీయుల పెర్సపేన్ పూజలు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని రిమ్మ గ్రామంలో సోమవారం పెందూర్ వంశీయుల పెర్సపేన్ పూజలు నిర్వహించారు. దాదాపుగా 215 కుటుంబాలు 414 మందితో కలిసి తమ ఆరాధ్య దైవమైన పెర్సపేన్‌కు ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించారు. ఈ పండుగను మూడు రోజుల పాటు జరుపుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమృత్‌రావ్, సర్పంచ్ పెందూర్ అనిల్ కుమార్, సీతారాం, దేవ్‌రావ్, శంకర్, మాణిక్ రావ్, ప్రభాకర్, మధన్, సుంగు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపును సందర్శించిన ఆర్డీవో

నవతెలంగాణ-కడెం

మండలంలోని లింగాపూర్ సమ్మర్ క్యాంప్‌ను ఆర్‌డివో స్రవంతి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో క్యాంప్ ఇన్చార్జికి, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. గతేడాది ఈ క్యాంప్‌ను ఐఐఐటీకి విద్యార్థి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యతోపాటు శరీర దృఢతత్వం, మానసిక ఉల్లాసంలో యోగా, క్రీడాలు ప్రముఖ పాత్ర వహిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ఆకుల బాలవ్వ లచ్చన్న, ఎస్ఎంఎస్ చైర్మన్ రాజనర్సిములు, తహసీల్దార్ చిన్నయ్య ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పీడీ ప్రభాకర్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

నవతెలంగాణ- బేల

బేల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సంఘం బాధ్యురాలు సునీత జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలో అధికారి బీజేపీ కాలరాస్తోందని మండిపడ్డారు. కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్‌లను తీసుకురావడం, పనిదినాన్ని 12గంటలకు పెంచడం వంటి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పద్మ నగేష్, కిష్టన్న,దశరథ్ తదితరులు పాల్గొన్నారు .

తలమడుగు: తలమడుగు మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మంజూల, కళావతి, రమణ, ధనలక్ష్మీ ఐకేపీ వీఓఏలు వినోద్, సీఐటీయూ నాయకులు చిన్నన్న, గంగన్న, రాధిక , భూమన్న, మోహన్, టి.కృష్ణ కారోబార్ కృష్ణ, నరేందర్‌రెడ్డి, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బ్లూ భీమ్ మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోనూ మేడే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమెందర్ మాట్లాడుతూ కాలాలు మారిన,ప్రభుత్వాలు మారిన ఈ దేశం లో కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదన్నారు.ఈ దేశాన్ని తన చెమట చుక్క తో నిర్మిస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు తీర్చలేని పాలకులు ఉన్నారన్నారు. హక్కులు ఎన్ని చట్టాలు ఉన్న కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవింద్, శివ, జాను, రాజు, మోహన్, గంగన్న భూమన్న పాల్గొన్నారు.



బేల


తలమడుగు

కడెం: మండలంలో పలు గ్రామాల్లో సీపీఐ-ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా జిల్లా కమిటీ సభ్యులు సునారికారి రాజేష్ అధ్యక్షతన మండలంలోని అంబారిపేట్, అల్లంపేల్లి, బాబా నాయక్ తండాలో సోమవారం మేడేను పురస్కరించుకొని జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కష్టాన్ని శ్రమను దోచుకొని తక్కువ వేతనాలు అందజేస్తున్నారని తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య విలాస్,జిల్లా కోశాధికారి దుర్గం లింగన్న, ఐ ఎఫ్ టి యు నాయకులు మధ్యవేని చిన్న రాజన్న,భానవాత్ సంతోష్,ఏఐకెఎమ్ఎస్ నాయకులు గుజ్జుల గజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి మండల కేంద్రంలో మేడే వేడుకలను సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు సునీత, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సుభద్ర ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. స్థానిక మార్కెట్ యార్డు రోడ్డు వద్ద కార్మిక సంఘాల ఐ.ఎఫ్.టి. యు.రాష్ట్ర నాయకులు జగన్ సింగ్,జిల్లా అధ్యక్షులు సుభాష్,మండల అధ్యక్షులు అనిల్ ఆధ్వర్యములో కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రభుత్వం కార్మిక కోడ్ చట్టాన్ని రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో అంగన్‌వాడీ టీచర్లు అర్జునే ఋషివర్త, కమల, సుభద్ర, పెంటు బాయి పాల్గొన్నారు.

పెంబి : పెంబి మండల కేంద్రం లో సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని సీపీఐ(ఎం) నిర్మల్ జిల్లా కమిటీ సభ్యులు తొడసం శంభు ఆధ్వర్యంలో ఐకేపీ, పంచాయతీ కార్మికులతో కలిసి సిఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు గోదూరి మల్లేష్, గోదూరి గంగయ్య,మల్లయ్య, చిట్యాల రాజన్న, ఐకేపీ వీవోఏలు స్వప్న,పశు మిత్ర లావణ్య,ఆశా కార్మికులు సువర్ణ, లావణ్య మమత, లక్ష్మి పాల్గొన్నారు. మందపెల్లి బస్టాండ్ వద్ద సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు కొండ్రా నర్సయ్య సోమవారం ఎర్రజెండాను ఎగురవేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చుంచు గంగన్న, శెట్టిపల్లి ఆశన్న, సాంబన్న పాల్గొన్నారు.

వందశాతం అక్షరాస్యతే రాత్రిబడి లక్ష్యం

నవతెలంగాణ-నార్నూర్

వయోజనులకు వందశాతం అక్షరాస్యత సాధించడమే రాత్రిబడి లక్ష్యమని, ఐకేపీ ఏపీఎం మైస రమేష్, స్థానిక సర్పంచ్ కనక సెవంత ప్రభాకర్ అన్నారు. సోమవారం బొప్పాపూర్ గ్రామంలో రాత్రిబడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వయోజనులకు పలకలు, నోట్‌బుక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం



మాట్లాడుతూ నెల రోజుల్లో వయోజనులు కష్టంగా కాకుండా ఇష్టంగా రాత్రి బడికి వచ్చి చదవడం రాయడం నేర్చుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీసీ సంతోష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వందన, కార్యదర్శి మమత, గ్రామస్తులు ఎస్‌హెచ్‌జీ మహిళలు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌పూల్ తాత్కాలికంగా మూసివేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు స్విమ్మింగ్ కోచ్ కొమ్ము కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కలుషితం కావడంతో నీటి తొలగింపు పనుల్లో భాగంగా సోమవారం నుండి గురువారం వరకు నాలుగు రోజుల పాటు స్విమ్మింగ్ పూలు తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు ఆయన తెలిపారు. తిరిగి శుక్రవారం నుండి విధిగా కొనసాగనున్నట్టు పేర్కొన్నారు. అదేవిధంగా సోమవారం నిర్వహించాల్సిన స్విమ్మింగ్ పోటీలను సైతం వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. త్వరలో పోటీల నిర్వహణ తేదీని ప్రకటించనున్నట్టు వెల్లడించారు

8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి

● టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకట్



ఆదిలాబాద్‌టౌన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కార్మికులకు 8 గంటల పని విధానం కొనసాగించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకట్ డిమాండ్ చేశారు. సోమవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షులు ఏ.స్వామి పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చికాగో పోరాట ఫలితంగా ప్రపంచమంతా కార్మికులు అనేక పోరాటాలు చేసి 8 గంటల పని విధానం తెచ్చుకుంటే ఇప్పుడున్న పాలకులు దాన్ని తుంగలో తొక్కి 12 గంటల పని విధానం తీసుకొస్తున్నారని అన్నారు. ఈ విధానం పూర్తిగా కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తుందని, ప్రస్తుత ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తు, కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని తెలిపారు. కార్మిక కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గం అందరూ ఏకమై పోరాడితేనే 8 గంటల పని విధానం ను కొనసాగించుకోగలమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షులు సూర్యకుమార్, జిల్లా కార్యదర్శులు విలాస్, గణేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కె.శంకర్, జిల్లా క్రీడా కన్వీనర్ ఎస్.చిన్నయ్య, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ లక్ష్మీనారాయణ, మండల బాధ్యులు కే.గంగాధర్, నగేష్, సంతోష్, ఎస్ నాందేవ్ పాల్గొన్నారు.

ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో...

భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో 138వ మే డే వేడుకలను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు జెండా ఎగురవేసి కార్మికులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు జగన్‌సింగ్, జిల్లా అధ్యక్షులు గౌరల సుభాష్‌లు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాల పెంపుదలకు, సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలు నిలిపివేయాలని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని అన్నారు. 1886 చికాగో నగరంలో కార్మికులు ఆనాడు పోరాడి సాధించిన హక్కులను మన ఓట్లతో గెలిచిన మన దళారి పాలకులు కొత్తగా హక్కులు కల్పించకపోగా ఉన్న హక్కులను, తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ రంగాలలో పనిచేసే కార్మికులు తీవ్రమైనటువంటి కష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధానమైన వేతన సమస్యపై పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, తక్కువ వేతనాలతో ఎక్కువ శ్రమ చేయించుకొని శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని మరోసారి గుర్తు చేశారు. లేనియెడల (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ మేడే సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉమ్రే నితిన్, వినోద్, సచిన్, రాజేశ్వర్ గౌడ్, శ్యామ్ సుందర్ ఉన్నారు.

తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ..

కార్మిక లోకం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటోందని జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్దన్, మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా స్థానిక పంజాబ్‌చౌక్‌లో తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఐక్యంగా ఉంటూ హక్కుల సాధనకు పాటు పడాలని అన్నారు. కార్మికుల హక్కుల కోసం చికాగో నగరంలో జరిగిన ఉద్యమాలకు గుర్తింపుగా ప్రతి ఏటా కార్మిక దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్మిక లోకం సాధించుకున్న హక్కులను సంరక్షించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలోనూ కార్మికులు అందించిన విశేషమైన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆవుల వెంకన్న, అశోక్ స్వామి, నాయకులు సాజిదోద్దీన్, దుర్గం శేఖర్, సిడం రాంకిషన్ పాల్గొన్నారు.

డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో...

కార్మికులు వారి పిల్లలను ఉన్నత స్థాయిలో నిలబెట్టేలా ఉన్నత చదువులు చదివించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ అన్నారు. సోమవారం ఇంటర్నేషనల్ లేబర్‌డేను పురస్కరించుకొని ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులు సేవలను అందరూ గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే, మున్సిపల్ కమిషనర్ శైలజ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్ పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని పలు కాలనీల్లో...

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. మేడేను పురస్కరించుకొని సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్, భాగ్యనగర్, అశోక్ రోడ్డు, పాత బస్టాండ్ ప్రాంతాల్లో సీపీఐ సీనియర్ నాయకులు ఎర్రజండాలను ఎగురవేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాడి అసువులు బాసిన నాయకుల త్యాగాలను స్మరించుకున్నారు. అటు మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక నిర్ణయాలు, విధానాలను ఉపసంహరించుకొని వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజికంగా, ఆర్థికంగా భద్రతను కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి జి. నారాయణ, సీనియర్ నాయకులు కట్ట కిష్టయ్య, కట్ట క్రిష్ణస్వామి, కట్ట చంద్రమౌళి, గాలిపెల్లి వెంకటస్వామి పాల్గొన్నారు.

ఇచ్చోడ : 137వ కార్మికుల దినోత్సవం సందర్భంగా సీఐటీయూ అధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో తపాలా శాఖ కార్యాలయం సమీపంలోని సీఐటీయూ గద్దె వద్ద కార్మికులతో కలిసి ఎర్ర జెండాను ఎగురవేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఏ.వెంకట్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. అర్హులైన కార్మికులకు లేబర్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పవర్ జితేందర్, ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, ఎంపీటీసీ శివకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, అమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక సుభాష్, ప్రధాన కార్యదర్శి సిరిసిల్ల భూమయ్య పాల్గొన్నారు.

తాంసి: మేడేను కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాల్లో, పలు గ్రామాల్లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తాంసి మండలం కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు ఏఐటీయూసీ అనుబంధ కార్మికులు జెండాను పట్టుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించి, కార్మిక సంఘం అధ్యక్షులు జెండాను ఎగురవేశారు. పిప్పల్‌కోటి గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ జెండాను ఆవిష్కరించారు. గొట్కూరి గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి చిలక దేవిదాస్ పార్టీ కార్యాలయం ఆవరణలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక కర్షకులకు ఈ జెండా అండగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్, బీఆర్ఎస్ కన్వీనర్ అరుణ్ కుమార్, కార్మికులు నరేందర్, రాములు, విలాస్, పోచ్చన్న, స్వామి, దత్తు ఉన్నారు.

ఖానాపూర్‌రూరల్ : ప్రముఖ వ్యాపారి గడ్డం కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్మిక దినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీలో కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందినీ సన్మానించారు. సోమవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయమని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను తెగించి విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల సేవను గుర్తించి కార్మిక దినోత్సవం సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కిషన్‌రెడ్డి దంపతులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఖలీల్, ఫ్లోర్‌లీడర్ చిన్నం సత్యనారాయణ, కౌన్సిలర్లు కిషోర్ నాయక్, కావలి సంతోష్‌లతో పాటు నాయకులు షాబీర్ పాషా, భూమన్నలు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : మండలంలో మేడే దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి ఎస్.గంగన్న ఆధ్వర్యంలో వడ్యాల్ గ్రామంలోని దేశాయ్ బీడీ కంపెనీ హెడ్ ఆఫీస్ వద్ద 138వ మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే జెండాను ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1886లో 8 గంటల పని దినాల కోసం కార్మిక వర్గం పెట్టుబడుదారులు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా చికాగోలో జరుగుతున్న ర్యాలీపై అక్కడి ప్రభుత్వం విచక్షణ రహితంగా కాల్పులు చేయడం మూలంగా కొంతమంది కార్మికులు చనిపోతూ వారు వేసుకున్న చొక్కాను విప్పి వారి రక్తంలో ముంచి ఎర్రజెండాను సృష్టించారని తెలిపారు. అనంతరం ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పని విధానం అమలులోనికి వచ్చిందని పేర్కొన్నారు. కాని నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి 12 గంటల పని విధానాలను ముందుకు తీసుకురావడం శోచనీయమని అన్నారు. కార్మిక కర్షక హక్కులకై పోరాడాలని అన్నారు. దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గం మేడేను ఘనంగా నిర్వహించుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.లక్ష్మి, కార్మిక నాయకులు సాయన్న, లింగన్న, సుజాత, శంకర్, నారాయణ, కిషన్, రవి, గంగాధర్ పాల్గొన్నారు.



లక్ష్మణచాంద



ఖానాపూర్‌లో...



తాంసిలో...



ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్‌టౌన్



ఇచ్చోడ

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఉట్నూర్

రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లను పర్మినెంట్ చేస్తూ నూతన రాష్ట్ర సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ తొలి సంతకం చేసిన సందర్భంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పరిపాలనా దక్షతతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందుతోందని అన్నారు. అన్నివర్గాల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ దస్త్రాలపై సీఎం కేసీఆర్ సంతకాలు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. హామిని నిలబెట్టుకున్న సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలో సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు తన్నీరు సతీష్, నాయకులు బాబాశ్యామ్, స్వామి, ముజీబ్, చంద్రశేఖర్ ఉన్నారు.

క్రైస్తవ అభ్యర్థికి ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

క్రైస్తవ అభ్యర్థికి ఎమ్మెల్సీ నామినేటేడ్ పదవి ఇవ్వాలని ఆదిలాబాద్ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు పాస్టర్ రాకేష్, చంద్రశేఖర్, డెనియల్, జయంత్, దయాకర్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసన్న కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు, అన్ని మతాలకు సమాన హక్కులు కల్పించినందుకు అభినందిస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో డా.బీఆర్ అంబేద్కర్ 125అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. అలాగే 33జిల్లాల క్రైస్తవుల మధ్య ఐక్యతను తీసుకువచ్చి, సామాజిక భద్రతను పెంపొందించి, కమ్యూనిటీ సమస్యలపై త్వరితగతిన స్పందించి పరిష్కరిస్తున్న తెలంగాణ యూనైటెడ్ క్రిష్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (టీయూసీపీఏ) జనరల్ సెక్రటరీ గోనె సోలమన్ రాజ్‌ని మేము సిఫార్స్ చేస్తున్నామని తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లో లక్ష మంది క్రైస్తవులతో క్రైస్తవ మహాసభ నిర్వహించేందుకు సహకారాన్ని అందించాలని కోరారు.

బాధిత విలేకరికి ఏలేటి పరామర్శ



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని కనకపూర్ గ్రామానికి చెందిన విలేకరి రాజాగౌడ్ తల్లి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న నిర్మల్ మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం కనకపూర్ గ్రామనికి వెళ్లి రాజాగౌడ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సరికెల గంగన్న, సూరకంటి ముత్యంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గాండ్ల చిన్నయ్య, గోవర్ధన్, నారాయణ, వేణుగౌడ్, గంగాధర్‌గౌడ్, సింగం సాయన్న, మోహన్ ఉన్నారు.

టీఎస్ఆర్జేసీ సెట్ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టీఎస్ఆర్జేసీ సెట్-2023కు సంబంధించి హాల్ టికెట్లను అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకోవాలని డీఈఓ ప్రణీత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 6న ఉమ్మడి జిల్లాలోని 17 పరీక్షా కేంద్రాల్లో ప్రవేశపరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 4,049 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. టీఎస్ఆర్జేసీడీసీ.సీజీజీ.గావ్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లను పొందవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు 040-24734899 ఫోన్ నెంబర్‌కు సంప్రదించవచ్చని సూచించారు.

ప్రోటోకాల్ పాటించలేదని జేసీకి ఫిర్యాదు



నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

మేడే సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేసవి శిబిరం ప్రారంభోత్సవ సందర్భంగా ప్రోటోకాల్ పాటించలేదని పేట జిల్లా అధ్యక్షుడు భూక్యా రమేష్ జేసీ రాంబాబుకు ఫిర్యాదు చేశారు. సోమవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఉదయం 7:30 నిర్వహించాల్సి ఉండగా 11 గంటలకు నిర్వహించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. స్థానికంగా అన్ని ఏర్పాట్లు చూసుకోవాల్సిందిగా డీఈఓ తనకు బాధ్యతలు ఇచ్చారని అయినప్పటికీ స్థానిక నిర్వాహకులు తనకు ఎలాంటి బాధ్యతలు ఇవ్వకపోగా స్టేజిపైకి పిలవకుండా అవమానించారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన జేసీ దృష్టికి తీసుకువెళ్లారు. మైదానంలో నీరు నిలువ ఉన్న పట్టించుకోకుండా క్రీడలు ప్రారంభించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. సమస్యలన్నీ అధికారులు దృష్టికి తేకుండా సూచన ప్రాయంగా ప్రారంభించడం సరైంది కాదని పేర్కొన్నారు.

సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



ఖానాపూర్‌రూరల్

నవతెలంగాణ-బాసర

సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ లక్ష్మణ్ రావు, ఎస్సై మహేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వేసవి సెలవుల సందర్భంగా ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు సమ్మర్ క్యాంప్‌లో ఆటలు, విజ్ఞాన సంబంధిత పాఠాలు బోధిస్తారని అన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఇంట్లో ఉండి సెల్‌ఫోన్ టీవీలు, చూడకుండా ప్రభుత్వం కల్పించిన ఈ సమ్మర్ క్యాంపులో ఆటలతో పాటు జనరల్ నాలెడ్జ్ ఇంగ్లీష్ తదితర వాటిని విద్యార్థులకు ఉచితంగా బోధిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈటీ సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో మే1 నుంచి మే31 వరకు నిర్వహిస్తున్న వేసవికాల ప్రత్యేక శిక్షణ శిబిరాలను విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మోహిద్ అన్నారు. సోమవారం మండలంలోని బీర్నంది జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆటలతో పాటు తెలుగు, గణితంలో విద్యార్థిని, విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందేలా విద్యాబోధన కూడా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగి సువర్ణ లక్ష్మణరావు, ఎంపీడీఓ బాలే మల్లేశం, వైస్ ఎంపీపీ వాల్‌సింగ్‌లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, పోషకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆదివాసుల ఆందోళన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మావల పరిధిలోని కుమురం భీం కాలనీవాసులకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ముందుగా కుమురం భీమ్ కాలనీ నుండి ఆదివాసులు ర్యాలీగా కలెక్టరేట్ తరలివచ్చి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతకు ముందు కాలనీలో మేడే వేడుకలు నిర్వహించి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు గోడం గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మావల మండలంలోని బట్టిసావర్గాం శివారం సర్వే నెంబర్ 72లోని కుమురం భీం కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఆదివాసీలకు జీఓ నంబర్ 58 ప్రకారం ఇంటి పట్టాలు, తాగునీరు, కరెంటు సౌకర్యాలు, కల్పించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆదివాసీల ఆందోళన నేపథ్యంలో వారి వద్దకు అదనపు కలెక్టర్ నటరాజ్, ఆర్డీఓ రమేష్ రాథోడ్ చేరుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలకు స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. దీంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉయిక సంజీవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెందుర్ జలపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావు, జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్ర శ్యాంరావు, జిల్లాప్రచార కార్యదర్శి వెట్టి మనోజ్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు గోడం రేణుక, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉయిక ఇందిరా, ఆదివాసులు ఉన్నారు.

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-ఉట్నూర్



అకాల వర్షంతో నష్టపోయిన రైతులతో పాటుగా ఈదురు గాలులతో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అన్నారు. మండలంలో ఆదివారం గాలివాన బీభత్సం సృష్టించిన విషయం విదితమే. సోమవారం బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిహారం అందించాలని సూచించారు. ఇటీవల పులిమడుగు గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త చెరుకు తోట షాట్ సర్క్యూట్‌తో కాలి బుడిదయిందని తెలుసుకుని ఆయనను పరామర్శించారు. ఆందోళన చెద్దవద్దని సూచించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

దళిత రత్న అవార్డు గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో దళితరత్న అవార్డులు అందుకున్న కత్తి గంగాధర్, నాతరి సరోజలను, బాబు జగ్జీవన్ రామ్ అభ్యుదయ సంఘం, టీఎమ్మార్పీఎస్, ప్రధాన్ ఆదివాసీ సేవా సంఘం, మాలమహానాడు సంఘాల ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సేవలు చేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మల్యాల స్వామి, దుర్వ నగేష్, మల్లెల మనోజ్, నక్క రాందాస్, సంపెర్ల అడెల్లు, లింగంపల్లి ప్రసన్నకుమార్, గజ్జల విలాస్, కళ్లపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 02 మే 2023

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మినరసింహం మాట్లాడుతూ డిగ్రీ ముగించుకొని వెళ్తున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండే విధంగా కషి చేయాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డిగ్రీ కోర్సులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.రాజేశ్వర్, డి.జనార్దన్, టి.దత్తాత్రేయ, దేవేందర్, వెంకటేశం, శారద, క్రిష్ణవేణి, డా.టేమాజి పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

నవతెలంగాణ-వేమనపల్లి



మండలంలోని నీల్వాయి గ్రామ పంచాయతీలో జరుగుతున్న చిన్న నీటి కుంట పనులను చెన్నూర్ క్లస్టర్ ఏపీడీ శంకరమ్మ పరిశీలించారు. సరాసరి వేతన పెంపు కోరకు కూలీలకు తగు సూచనలు ఇచ్చారు. నీల్వాయి నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మయ్య, సర్పంచ్ గాలి మధు, ఏపీఓ సత్య ప్రసాద్, ఈసీ మధుకర్, సాంకేతిక సహాయకులు కృష్ణ మోహన్, పంచాయతి కార్యదర్శి అశోక్, క్షేత్ర సహాయకులు కిషన్ పాల్గొన్నారు.

రెపరెపలాడిన అరుణ పతాకం

• కార్మిక వాడల్లో ఘనంగా 137వ మేడే వేడుకలు • అంబరానంటిన కార్మికుల సంబరాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆరుణ పతాకం రెపరెపలాడింది. 137వ మే డే వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో కార్మిక జెండాలు ఆవిష్కరించి కార్మికుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్మిక వాడల్లో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే సంబరాలు అంబరాన్నంటాయి.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ మాట్లాడుతూ దేశంలో 95 శాతం మంది అసంఘటిత రంగంలో కార్మికులుగా పనిచేస్తున్నారని వారికి సరైన వేతనాలు అమలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల కార్తీక్, రాజ్ కుమార్ నాయకులు టీకానంద్, శ్యామ్ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో సంగం రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి జెండా ఆవిష్కరించారు. అనంతరం కుటుంబ సంక్షేమ నిధి పథకంలో సంఘ సభ్యులను చేర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం ఇందు రావ్, తంగేడి పల్లి రమేష్, కాంపెల్లి ఉషన్న, జాదవ్ సుభాష్, బండే హరీష్, మోతే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో

జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, బస్టాండ్‌లో ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు అశోక్, బూరుగుడాలో జెండాను సీపీఐ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ, హమాలి జెండాను అధ్యక్షుడు సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని అన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ రద్దు చేసి-44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, నాయకులు షఫిక్, దివాకర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో

సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జనకాపూర్ లోని కార్యాలయంలో జెండాను పార్టీ నాయకుడు వీరయ్య ఆవిష్కరించగా, ఐఎఫ్టీయూ జెండాను ఎల్లయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జగజంపుల తిరుపతి, పట్టణ నాయకులు బాబా, మురారి, రాపర్తి రవి, బుచ్చన్న, ఇస్తారి, మహేష్, తాజ్, వినోద్, కృష్ణ, వంశీ, అబ్దుల్లా పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో

జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనం ఆవరణలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్‌లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు దూడల అశోక్, కమలాకర్, రామచందర్, ఆనంద్ రావు, ధర్మయి రవి, సదయ్య, శంకర్, నరసయ్య, మురళి, తిరుపతి, రాజన్న, మహేష్, నరేష్ పాల్గొన్నారు.


ఆసిఫాబాద్‌లో..


రామకృష్ణాపూర్‌లో..

వాంకిడి : మండలకేంద్రంలో సోమవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు విలాస్ హైదరాబాద్-నాగ్‌పూర్ అంతర్‌రాష్ట్ర రహదారిపై జెండాను ఆవిష్కరించారు. అలాగే భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రవి హైదరాబాద్-నాగ్‌పూర్ అంతర్‌రాష్ట్ర రహదారిపై జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముండె విమలాబాయి, జడ్పీటీసీ అజయ్‌కుమార్, సర్పంచ్ తుకారాం, వ్యాపారవేత్తలు అవినాష్, అనిల్, శివ, హైమద్‌తో పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : పట్టణంలోని స్థానిక హమాలి, భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సంఘ గౌరవ అధ్యక్షుడు గాండ్ల సమ్మన్న చేతుల మీదుగా జెండా ఆవిష్కరించి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రామిడి కుమార్, హమాలి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మర్రి సదానందం, జీలకర్ర రాయమల్లు పాల్గొన్నారు.

137వ మేడే పురస్కరించుకుని సోమవారం సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గనులు, ప్రధాన కూడళ్లలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ, పట్టణ అధ్యక్షులు మిట్టపెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ జెండాలు ఎగురవేసి, మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, మెరుగు రాజేశం, ఏఐటీయూసీ నాయకులు గిత్త గిరి, ఎగుడ మొండి, ఎండీ హుస్సేన్, సీపీఐ నాయకులు గుమస మల్లేష్, మామిడి గోపి రచకట్ల మదునయ్య మరపెల్లి రవి, చిరంజీవి, లింగరావు పాల్గొన్నారు.


కెరమెరిలో..

నస్పూర్ : నస్పూర్ మున్సిపాలిటీ ఏరియాలో 137వ మే డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అన్ని గనుల్లో, నర్సయ్య భవన్, షిర్కే సెంటర్లో ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కలవేన శంకర్ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బాజీ సైదా, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శిలు కొట్టే కిషన్ రావు, మోత్కూరి కొమురయ్య సీపీఐ నాయకులు ఉద్యోగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ సీఐటీయూ కార్యాలయంలో ఉద్యోగ సంఘాల సమన్వయ సమితి మీద రంగురాజ్యం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు మిడివెల్లి శంకర్, గోదారి భాగ్యరాజు, సంయుక్త కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, బాలాజీ, వెంగళ శ్రీనివాస్, కుమారి పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీలో పనిచేసిన జవాన్లను మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, పూదరి కుమార్, కెడికే ప్రకాష్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు కొయ్యల వెంకటి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. నస్పూర్ కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో కేంద్ర ఉపాధ్యక్షులు డికొండ అన్నయ్య జండా ఆవిష్కరించారు.

పెంచికల్‌పేట్ : మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండాను ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షురాలు చంద్రకళ, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన కార్మికులు పాల్గొన్నారు.

కాసిపేట : కాసిపేటలో సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి దాగం మల్లేశ్ జెండా ఎగరవేశారు. దేవాపూర్ బస్టాండ్ దగ్గర సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి గట్టు సర్వేశం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాడి గట్టయ్య, జాడి పోశం, బండారి సత్తయ్య, చాగం రాజలింగు, సంగీత పాల్గొన్నారు.

కెరమెరి : మండల కేంద్రంలో సోమవారం మే డే వేడుకలను సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కార్యదర్శి కూటికల ఆనంద్‌రావు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నరసింహ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట సీనియర్ కార్మిక నాయకురాలు శంకరమ్మ, సీపీఐ(ఎం) సీఐటీయూ కార్యాలయం ముందు జాడి మల్లయ్య, సంజీవయ్య కాలనీలో జి.సంజీవ్, ప్రభుత్వ ఆస్పత్రిలో నగరం పద్మ, విద్యుత్ కార్యాలయంలో రాయుడు చంద్రశేఖర్, ఐకేపీ కార్యాలయంలో సిరి శెట్టి శ్రీనివాస్, స్టేషన్ రోడ్డు కార్యాలయం ముందు కుశన్న రాజన్న, రాజీవ్ గాంధీ చౌరస్తాలో హమాలీ యూనియన్ అధ్యక్షులు గులం దస్తగిరి జెండావిష్కరణ చేశారు. అక్కడి నుండి వివిధ రంగాల కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఆశా కార్మికులు, బజారు హమాలీ, ఐకెపి వివో లు, మున్సిపల్ కార్మికులు, ఎస్పీఎం కార్మికులతో పట్టణంలోని పలు వీధుల నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఎదుట సభ నిర్వహించారు. సభ అధ్యక్షులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్, కోట శ్రీనివాస్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కుశన రాజన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు ఓట్ల రవి, అలవాల చంద్రయ్య, పంచశీల కిషన్, శ్రీనివాస్, లక్ష్మి, భాగ్య, గుమ్మ, సుధాకర్, మల్లేష్, రమేష్ శంకరమ్మ పాల్గొన్నారు.


కాగజ్‌నగర్‌లో ..


కాసిపేట్‌లో ..

నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



నవతెలంగాణ-వేమనపల్లి

నీల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుంపుటం గ్రామంలో సోమవారం ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్సై సుబ్బారావు 35 మంది పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. సరైన పత్రాలు లేని 23 ద్విచక్ర వాహనాలు, 02 ఆటోలు సీజ్ చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ నేరాల నిర్మూలనకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులకు షెల్టర్ ఇవ్వకూడదని, తెలవక ఎవరికైన షెల్టర్ ఇస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై సుబ్బారావు పోలీసులు పాల్గొన్నారు.

టీఏజీఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్



తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ప్రథమ మహాసభల సందర్భంగా జిల్లా నూతన కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడసం భీమ్ రావు సమక్షంలో 11 మందితో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కోరంగ మాలశ్రీ, కార్యదర్శిగా నేర్పల్లి అశోక్ ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా కోట శ్రీనివాస్, నైతం రాజు, సహాయ కార్యదర్శులుగా మడావి గణపతి, నల్లి దామోదర్, జిల్లా కమిటీ సభ్యులుగా దూల లక్ష్మి, కొర్వేత చిన్ను పటేల్, బండి మల్లేష్, సుంకె లక్ష్మీ, దిగిడ బక్కన్నలు ఎన్నికయ్యారు. మహాసభల్లో భాగంగా నూతన కమిటీ ఆధ్వర్యంలో పలు తీర్మానాలు చేశారు. వాటిలో 50శాతం గిరిజనులు ఉన్న గ్రామాలను ఏజెన్సీలో కలపాలని, పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఆదివాసి గ్రామాలలో మౌళిక సదుపాయాలు అయిన మంచినీరు, రోడ్ల సౌకర్యం కల్పించాలని, జిల్లా కేంద్రంలో ఆశ్రమ పాఠశాల(గర్ల్స్)ను పునఃప్రారంభించాలని తీర్మాణించారు. అదేవిదంగా కార్పోరేట్ కంపెనీలకు అటవి భూమి ఇచ్చే విధంగా బీజేపీ సర్కార్ తీసుకువచ్చిన నూతన అటవీ పరిరక్షణ నియమాలు వెనక్కి తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్యులను, ఇతర ఆరోగ్య సిబ్బందిని నియమించాలని, జీఓ నెం.3ను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. ఏజెన్సీలో చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవన యాజమానులపై, చోద్యం చూస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మహాసభ తీర్మానంచేసింది.



సింగరేణి ప్రయివేటీకరణను అడ్డుకునే బాధ్యత కార్మికులదే

నవతెలంగాణ-నస్పూర్

దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కేంద్రం ప్రయివేట్ పరం చేశాయని, ఇప్పుడు సింగరేణి కూడా ప్రయివేటీకరణ దిశగా అడుగులు వేస్తూ నాలుగు బొగ్గు బ్లాక్‌లను వేలం వేస్తుందని, సింగరేణి ప్రయివేటీకరణను అడ్డుకునే బాధ్యత కార్మికులదేనని ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు. మే డే సందర్భంగా సోమవారం సీసీసీ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం కమ్యూనిస్టులు బలంగా ఉండాలని, ఎర్రజెండా, నీలి జెండా కార్మికుల హక్కుల కోసమే పోరాటం చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అనేది ఒక ఎస్సీ, ఎస్టీ వారి కోసమే కాకుండా సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులందరి హక్కుల కోసం పోరాటం చేస్తుందని అన్నారు. బొగ్గు గనులు ప్రయివేటీకరణ అయితే కార్మికుల మనుగడ కష్టతరం అవుతుందని తెలిపారు. అందుకే కార్మికులందరూ కలిసికట్టుగా పోరాడి సింగరేణి ప్రయివేటీకరణ కాకుండా చూడాలని కోరారు. ఈ లో సెంట్రల్ మెంబర్ ఇరుగురాల శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా కన్వీనర్ దేగల ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ రేడపాక లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీ శెట్టి శంకరయ్య, అంద వెంకటేష్, నాయకులు రవిబాబు, మురళి, వెంకటేష్, కమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అధికారులకు వినతి

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని సోనాపూర్ గ్రటావ్‌పల్లికి చాలా రోజుల నుంచి ఆర్టీసీ బస్సు రావడం లేదని, బస్సు రాకపోకలను పునఃప్రారంభించాలని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందించారు. ఆదివాసీ గిరిజన గ్రామాలను కలుపుతూ సోనాపూర్ గ్రటావ్‌పల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు రాకపోకలు సాగించగా చాలా రోజుల నుంచి నిలిపివేశారని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే పునఃప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు మడావి వెంకటేశ్, ఆదివాసీ నాయక్‌పోడ్ అధ్యక్షుడు బద్ది శ్రీనివాస్, కోట్నాక తిరుపతి, ఉపాధ్యాక్షుడు పెంద్రం శంకర్, కోశాధికారి పెంద్రం ప్రభాకర్, చిక్రం రాందాస్, మడావి గంగారాం పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్య

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రానికి చెందిన ఓరియంట్ సిమెంట్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మికుడు ఏల్పుల రాజేశం(47) సోమగూడెం సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేశ్ గౌడ్ తెలిపారు. ఏల్పుల రాజేశం ఆరోగ్య సమస్యలతో బాధ పడుతూ ఆదివారం అర్ధరాత్రి సోమగూడెం సమీపంలోని రైల్వే పట్టాలపై మంచిర్యాల నుంచి బల్లార్షా వైపుగా వెళ్లే గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

భారీ వర్షానికి కల్లాల్లో తడిసిన ధాన్యం

నవతెలంగాణ-హాజీపూర్

మండలంలో ఆదివారం రాత్రి సోమవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. గత నెలరోజులుగా రైతులు రబీ వరి పొలాలు కోస్తూ ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోస్తున్నారు. ఆరిన ధాన్యాన్ని కుప్పజేస్తూ రాసులుగా పోస్తున్నారు. కేంద్రాల్లోని ధాన్యం కొనుగోలు జరగడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబోసేందుకు, దానిపై కప్పేందుకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో లేకపోవడంతో అద్దెకు తీసుకువచ్చి వాటిపై ధాన్యాం ఆరబోస్తున్నారు. వర్షాలు కురిస్తే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అందుబాటులో ఉంచాల్సిన టార్పాలిన్ కవర్లు కానరావడం లేదు. గత వారం రోజులుగా జిల్లాలో ఏదో ఓ చోట వర్షం కురుస్తోంది. ఇంకా కోత కోయని పొలాలు వర్షంతో కోతకు సహకరించక పోవడంతో రైతుకి ఆర్థికబారం పడుతుంది. వర్షాలకు వరి పైరు నేల వాలడంతో సుడిదోమ ఆసించి పంటకు తీరని నష్టం వాటిల్లింది.

నీట మునిగిన ధాన్యం

వర్షం కురవడంతో కొన్ని ప్రాంతాల్లో కల్లాల్లోనే ధాన్యం నీటమునిగింది. నంనూర్, ముల్కల్లా, వేంపల్లి, గుడిపేట్, నర్సింగపూర్, రాపల్లి,



కర్ణమామిడు, పెద్దంపెట్, గొల్లపల్లి, దోనబండలో వర్షం కురిసింది. కల్లాల్లో లోని ధాన్యం కొనుగోళ్ళకు నోచుకోక పోవడంతో వర్షానికి తడిసింది. లోతట్టు ప్రాంతాల్లో నీటిలో మునిగిగింది. ఇప్పటికే కొనుగోళు ు జరపాల్సి ఉండగా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన ఇప్పటికీ 5 శాతానికి మించి కొనుగోళ్ళు కాలేదు. తడిసిన ధాన్యం మొలకలు వచ్చే అవకాశం ఉందని, మరో వారం రోజులు ఆరబెడితే కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ రాదని రైతులు ఆందోలన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఎమ్మెల్యే దివాకర్ రావు, ఆర్డీఓ, తహసీల్దార్‌లు మండలంలో పర్యటించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి ధాన్యాన్ని మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తామన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

10 ఎకరాల ధాన్యం వర్షంలో తడిసింది

తిప్పని భుమేశ్, గుడిపేట్, హాజీపూర్ మండలం



నేను పదేకరాలో వరి సాగు చేసాను. కోసిన ధాన్యాన్ని వారం రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి. తరలించాను. వారం నుండి వర్షాలు కురుస్తున్నాయి. రోజు ఇక్కడే పడిగాపులు కాస్తూ ధాన్యం ఆరబెట్టాను. కొనుగోలు చేయకపోవటంతో రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసి కొట్టుకుపోయింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలి.

కార్మికులు చట్టాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు ఉన్నాయని వాటిని వినియోగించుకొని అదనపు జూనియర్ సివిల్ జడ్జి షరీనా కార్మికులకు సూచించారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆదివాసి భవనంలో భవన నిర్మాణ కార్మికులకు నిర్వహించిన ఆరోగ్య పరీక్షలకు సంబంధించి వైద్య శిబిరంలో న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పని ప్రదేశాల్లో కార్మికులకు అవసరమైన మౌలిక వసతులు ఉండాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, వేతనం చెల్లించడంలో స్త్రీ పురుష భేదం ఉండకుండా



చూడాలన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదని సూచించారు. మహిళల పట్ల సరైన గౌరవంతో ప్రవర్తించాలన్నారు. కార్మికులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా, ఆగ్రహ, ఆవేశాలకు గురికాకుండా మానసిక ఆరోగ్యంతో ఉండేలా చూసుకోవాలన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం 1987 ప్రకారం కార్మికులకు అనేక రకాల హక్కులు ఉన్నాయన్నారు. కార్మికులకు న్యాయ సలహాలు అవసరమైనప్పుడు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యశాఖ ఆధ్వర్యంలో 200లకు పైగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా కార్మిక శాఖ అధికారిని మజీరున్నీసా బేగం, సిబ్బంది అబ్దుల్ ఖాలీక్, అడ్వకేట్లు రాజీవ్ రెడ్డి, కిషోర్ కుమార్, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి దూడల అశోక్ మండలాధ్యక్షుడు కమలాకర్, నాయకులు ఆనంద్ రావు, ధర్మాయి రవి పాల్గొన్నారు.

కరోనాలో స్మార్ట్ ఫీజు వసూలు చేసిన పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కరోనా సమయంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థుల వద్ద స్మార్ట్ ఫీజు వసూలు చేసిన కాగజ్‌నగర్ కేంద్రంలోని సెయింట్ క్లారెంట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం కార్యకర్త ఎండీ అజీమ్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో విద్యార్థుల వద్ద నుండి ట్యూషన్ ఫీజు మాత్రమే వసూలు చేయాల్సి ఉన్నప్పటికీ సెయింట్ క్లారెంట్ స్కూల్ యాజమాన్యం దానికి విరుద్ధంగా ప్రతి విద్యార్థి వద్ద నుండి రూ.1500 స్మార్ట్ ఫీజు వసూలు చేశారని తెలిపారు. గతంలో దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని వివరించారు. పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించినందుకు అందులోనే చదువుతున్న తమ పిల్లల రిజల్ట్ ఆపివేశారని కలెక్టర్ దృష్టికి విషయం తీసుకువెళ్లడంతో పరిష్కారం జరిగిందన్నారు. విద్యార్థుల వద్ద నుండి అక్రమంగా వసూలు చేసిన ఫీజు తిరిగి ఇచ్చేలా ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభం

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పోనకల్ ప్యాక్స్ కార్యాలయంలో, తిమ్మాపూర్, రాంపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని, పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుతారి వినయ్, సర్పంచులు జక్కు భూమేష్, జాడి గంగాధర్, అల్లునురి సులోచన రవి, ప్యాక్స్ ఛైర్మెన్ శీలం రమేష్, కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ యాదవ్, డైరెక్టర్లు రజాక్, బీవీఎస్ నాయక్ పాల్గొన్నారు

సరస్వతి శిశు మందిర్‌లో సమ్మర్ క్యాంప్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలోని బాలాజీనగర్ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆ పాఠశాల జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత సోమవారం సమ్మర్ క్యాంప్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలువుల్లో 20 రోజులపాటు విద్యార్థులకు మే 1 నుంచి 20 వరకు సమ్మర్ క్యాంపు ఉంటుందన్నారు. ఇందులో పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలు, సదాచారం, భగవద్గీత శ్లోకాలతో పాటు వేదిక్ మాథెమాటిక్స్, యోగా నేర్పించబడతాయని తెలిపారు. ఈ వేసవి సెలవులను 5 నుంచి 15 సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఏ స్కూల్ విద్యార్థిని విద్యార్థులైన ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ పాఠశాల ఆచార్యులు ప్రబంధకారిని ఇందూరి వెంకటేశం, భారతి పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
మంగళవారం 02 మే 2023

అనుమతి ఉన్న విత్తనాలనే అమ్మాలి

నవతెలంగాణ-బోథ్



ప్రభుత్వం ద్వారా అనుమతి ఉన్న విత్తనాలను అమ్మాలని సిఐ కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫర్టిలైజర్, పెస్టిసైడ్ విత్తనాల డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి కల్గిన విత్తనాలను దుకాణాల్లో విక్రయించాలని సూచించారు. విత్తనాలు, ఎరువుల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీధర్ స్వామి, ఏవో విశ్వామిత్ర పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని పెద్దనపల్లి శివారులోని సర్వే నెంబర్ 5లో ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు యత్నించగా రెవెన్యూ అధికారులు అడ్డుకొని ప్రభుత్వ భూమిగా బోర్డును ఏర్పాటు చేశారు. సర్వే నెంబర్ 5లో సింగరేణిలో నష్టపోగా నష్టపరిహారం కూడా తీసుకున్న కొంత మంది పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కంచె వేసి కబ్జా చేసేందుకు యత్నించారు. తహసీల్దార్ దిలీప్ కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఆర్ఐ సులోచన, మండల సర్వేయర్ రాజశేఖరాచారి, రెవెన్యూ సిబ్బంది కలిసి ప్రభుత్వ భూమిగా గుర్తించి బోర్డును ఏర్పాటు చేశారు.

కార్మికవర్గ ఐక్యతకు గుర్తు మే డే

నవతెలంగాణ-కాగజ్‌నగర్

అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతకు మే డే సంకేతమని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. త్రివేణి అన్నారు. ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సోమవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకురాలు రమాదేవి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒక్కటైన కాలానికి నిలువెత్తు సాక్ష్యం మేడే అన్నారు. ఎనిమిది గంటల పనిదినం, కార్మిక హక్కుల కోసం నినదించిన మహోజ్వల ఘట్టమన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి' అనే నినాదం విశ్వవ్యాప్తంగా మారుమ్రోగి శ్రామిక చైతన్యాన్ని రగుల్కొల్పింది, ఈ శ్రామికవర్గ విజయమానికి చిహ్నంగా 8 గంటల పని దినం చట్టబద్ధం చేయబడిందన్నారు. అదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవానికి అంకురార్పణ అయ్యిందని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ మోడీ పాలనలో గత 8 ఏళ్ళుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారన్నారు. యూనియన్లు పెట్టుకునే హక్కును నిరాకరిస్తున్నారు. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలివ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు. వినోద. వై.అరుణ. మల్లేశ్వరి. కపిల.శంకరమ్మ. కుమారి తదితరులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో...

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో..

ఆదిలాబాద్‌టౌన్ : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని సీపీఐ(ఎం) కార్యాలయంతో పాటు వివిధ గ్రామాలు, కాలనీల్లో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అరుణాపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డారు. 8 గంటల పనిదినాన్ని 12గంటలకు పెంచారన్నారు. కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు కోడ్‌లుగా మార్చారని మండిపడ్డారు. కార్మికుల కడుపులు కొట్టి, కార్పొరేట్ శక్తులైన ఆదానీ, అంబానీల కడుపులు నింపుతున్నారని పేర్కొన్నారు. 2014లో అదానీ ప్రపంచ కుబేరుల్లో 609 స్థానంలో ఉండగా మోడీ పుణ్యమా అని ఏకంగా 2వ స్థానానికి ఎగబాకారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై కుల, మతాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మరో పక్క రాష్ట్రంలో ఐకేపీ వీఓఏలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలు చేస్తుంటే పట్టనట్టు వ్యవహరించడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వారి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.గంగన్న, ఆర్.మంజుల, నాయకులు పోసాని, రేణుక, డి.వెంకన్న, జి.స్వామి, రాహుల్, కె.ఆశన్న పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో...

రెబ్బెన : మండలకేంద్రంతో పాటు గోలేటిలో కార్యాలయ ఆవరణలో మేడే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గోలేటి సీఐటీయూ కార్యాలయం వద్ద సీఐటీయూ అనుబంధ కాంట్రాక్టు కార్మికుల సంఘం కార్యదర్శి ఓదెలు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు సిద్దెంకి సత్తయ్య, వెల్ఫేర్ అసోసియేషన్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు రాజశేఖర్, మండల గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి దేవాజీ, నర్సరీ కార్మికులు అనిత, విజయలక్ష్మి, దోంగ్రి మీరాబాయి, శంకర్, సామయ్య, నర్సయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంబాలలో ఏఐటీయూసీ జెండాను మండలాధ్యక్షుడు జి రాజేష్ ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ మాట్లాడుతూ సింగరేణి, ఆర్టీసీలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వం రంగ సంస్థలో 8 గంటల పని దినాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు తగ్గించాలన్నారు. స్కీం వర్కర్లందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 1995 పెన్షన్ చట్టాన్ని అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.10 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాస్, నరేష్, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు. ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలోనూ మేడే నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దుర్గం రవీందర్, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జగ్గయ్య, శేషు పంతులు, ఉయిక చంద్రశేఖర్, కిరణ్‌బాబు, ఫిట్ కార్యదర్శులు జూపాక రాజేష్, దివాకర్, కృష్ణమోహన్, మల్లేష్, బెల్లంపల్లి ఏరియా నాయకులు పోచం, రాజయ్య జిల్లా వ్యవసాయ శాఖ కార్యదర్శి రాయిల్ల నర్సయ్య, కాంట్రాక్టు కార్మికుల గోలేటి ప్రధాన కార్యదర్శి చల్లూరి అశోక్, సాగర్‌గౌడ్, స్టూడెంట్ యువజన నాయకులు పూదరి సాయి, బాలునాయక్ పాల్గొన్నారు.

భీమిని : కర్జిభీంపూర్‌లో ఎర్రజెండా ఎగురవేసి చికాగో అమరవీరులకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గెడాం రమేష్, చంద్రు, లక్ష్మన్న, సంద్ర శంకరి, కటకం సత్తయ్య భీమయ్య పాల్గొన్నారు.

కార్మికవర్గ చైతన్యంతోనే హక్కులు సాధ్యం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కార్మిక వర్గ చైతన్యంతోనే హక్కులు సాధించుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజ్ గోపాల్ అన్నారు. సోమవారం మందమర్రి ఏరియాలోని వివిధ గనులపై జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ చికాగోలో అమరులైన వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ నాడు 8 గంటల పని కొరకు పోరాటం చేసి సాధించుకుంటే నేటి పాలకులు పని గంటలను పెంచుకుంటూ ఉన్న చట్టాలను తీసివేసి చట్టబద్ధతలేని లేబర్ కోడ్స్‌ను తయారు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేసుకుంటూ బడా పెట్టుబడిదారులకు విదేశీ సంస్థలకు కట్టబెడుతూ కార్మిక వర్గానికి హక్కులనేవి లేకుండా చేస్తున్న పాలకుల విధానాలను కార్మిక వర్గం అర్థం చేసుకుని పోరాటం చేయాలని కోరారు. కార్మిక వర్గానికి అవగాహన కల్పిస్తూ చైతన్య వంతం చేసే యూనియన్లకు మాత్రమే మద్దతు తెలిపి యాజమాన్య ప్రభుత్వ విధానాలపై పోరాడి ఉన్న హక్కులను సాధించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, ఆర్గనైజర్ ఆరిఫ్, శ్రీనివాస్, చైతన్య రెడ్డి, భరత్, కలవల శ్రీనివాస్ వివిధ గనుల పిట్ సెక్రటరీలు అయిందాల శ్రీనివాస్, మేడి రాజమల్లు, సంకే వెంకటేష్ లింగాల రమేష్, బంగారు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు : ఎమ్మెల్యే



నవతెలంగాణ- ఖానాపూర్

రైతులు ఆందోళన చెందొద్దని ప్రభుత్వం ఆనుకుంటుందని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం ఖానాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యాన్ని ఆమె పరిశీలించారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా తాడిపత్రిలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మాజీ జెడ్పిటిసి రాము నాయక్, మాజీ సర్పంచ్ వెంకగౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్దుల్ కలీం, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కాసిపేటలో భారీ వర్షం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. దుబ్బగూడెంలో విద్యుత్ స్తంభంతో సహ వైర్లు చెట్లపై పడ్డాయి. దీంతో రోడ్లపై తీవ్ర ఇబ్బందులు తలెత్తడంతో పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సోమగూడెం నుంచి కాసిపేట వరకు ఉన్న రహదారిపై చెట్లు భారీగా కుప్పకూలాయి. సోమగూడెంలో సింగరేణి ప్రాంతంలో ఉన్న సింగరేణి కాలువలో నీరు పోవడానికి సరైన మార్గం లేకపోవడంతో స్థానికంగా ఉన్న ఇళ్లలో నీరు చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేఖానాయక్

నవతెలంగాణ- కడెం

కడెం మండలం చిన్న బెల్లాల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాల్లో ఎమ్మెల్యే ఆజ్మీరా రేఖానాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడెం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నల్ల జీవన్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గొల్ల వేణుగోపాల్, పెద్ద బెల్లాల్ సర్పంచ్ రమాదేవి సురేందర్, కొత్త మదిపాడుగా సర్పంచ్ జాడి రాజమణి ఇందుర్, ఏలగడప సర్పంచ్ సత్తమ్మ గంగన్న, మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాసర ఆలయంలో భక్తుల కోలాహలం

నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో సోమవారం భక్తుల కోలాహలం నెలకొంది. వేసవి సెలవులు శుభ ముహూర్తాలు ఉండటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి నది తీరాన గల శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తమ చిన్నారులకు ఆలయ సన్నిధిలోని అక్షరాభ్యాస మండపాలలో అక్షరాభ్యాస పూజలు జరిపించారు. ఆలయంలోని అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి అన్నదాన సత్రంలో భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆదిలాబాద్‌టౌన్ : ఈ నెల 2న మంగళవారం 33 కెవి బంగారిగూడ ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్ తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరమ్మతుల కారణంగా ఆదిలాబాద్ రూరల్ మండలంలోని

బంగారిగూడ, పిప్పల్‌దరి, అంకోలి సబ్ స్టేషన్‌లో ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ల పరిదిలోని గ్రామ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపూర్

తెలంగాణ ప్రభుత్వం వేసవికాలంలో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. సోమవారం ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 సంవత్సారాల నుండి 15 సంవత్సారాలు నిండిన చిన్నారులకు ఇక్కడ అన్ని రకాల ఆటల పోటీలపై శిక్షణ అందిస్తారని అన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాక్షించారు. అంతేకాకుండా క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు, తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో బాల మల్లేశం, మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్, మున్సిపల్ కమిషనర్ రత్నాకర్ రావు, ఎస్ఐ ఆర్ శంకర్, కౌన్సిలర్లు కావాలి సంతోష్, కిషోర్ నాయక్, మాజీ జెడ్పిటిసి రాము నాయక్, పుప్పాల శంకర్, మస్కాపూర్ ఎంపిటిసి స్వప్న గజేందర్, ఖానాపూర్ మున్సిపల్ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

కడెం : నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా మే 1 నుండి 31 వరకు నిర్వహించనున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం కడెం మండల కేంద్రంలో నిర్మల్ ఆర్డీఓ స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ సంపూర్ణ వికాసం కోసం చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. ప్రతినిత్యం క్రీడల్లో పాల్గొనడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తద్వారా ప్రతి పనిలో ప్రత్యేక శ్రద్ధ చూపించే విధంగా తయారవుతారన్నారు. ప్రతి విద్యార్థి స్వీయ క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, సమయపాలన పాటించాలని సూచించారు. కలెక్టర్ ప్రత్యేకత శ్రద్ధ తో నిర్వహిస్తున్న క్యాంపును అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మణ్, మాజీ సర్పంచ్ చిట్యాల చిన్నయ్య, వార్డు సభ్యులు కాంపెల్లి రవి, పంచాయతి సెక్రటరీ కుర్శీద్, గ్రామపంచాయతీ సిబ్బంది, సమ్మర్ క్యాంపు మండల ఇంచార్జ్ బోయిని వెంకటరమణ, కడెం క్యాంపు నిర్వాహకురాలు రసజ్ఞ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : వేసవి శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థులు విలువైన సమయాన్ని వథా చేయరాదన్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ ముత్యంరెడ్డి గ్రామ పంచాయతీ తరపున విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, ఎంపీడీఓ మోహన్, ఎంపీవో నసీరుద్దీన్, పీడీ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు సిరాజ్ పాల్గొన్నారు.

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. సోమవారం జిల్లా అదనప కలెక్టర్ రాజేశం, ఆర్డీఓ రాజేశ్వర్‌తో కలిసి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల నాయకులు అధికారులతో కలిసి పని చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులపై విచారణ జరుపుతున్నారని, రాజకీయ పార్టీల నాయకులు సైతం బూత్ స్థాయి అధికారులకు సహకరిస్తూ స్పష్టమైన జాబితా రూపొందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఓటింగ్ శాతం పెంచడంలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమైనదని, రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే బూత్ స్థాయి అధికారికి, తహసీల్దార్లకు తెలియజేయాలని తెలిపారు. ప్రతి మండలంలో తహసిల్దార్ కార్యాలయాలలో నిర్వహించు సమావేశానికి రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులు హాజరయ్యే విధంగా నాయకులు సహకరించాలన్నారు. జూన్ 1 నుండి ఈవీఎం గోదాములలో ఈవీఎం పరికరాల పని తీరును రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ జితేందర్ పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో పశువులు మృత్యువాత

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని పెంచికల్‌పేట్ గ్రామానికి చెందిన రైతులు పట్టణ మధూకర్, సామెల రాములు, దాసరి శంకర్‌కు చెందిన మూడు పశువులు సోమవారం విద్యుద్ఘాతంతో మృత్యువాత పడ్డాయి. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్ తీగలు తెగి ఉండడంతో గ్రామ శివారులో మేతకు వెళ్లిన పశువులు విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడ్డట్టు బాధితులు తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ అంజల్‌కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి నష్టపోయిన పశువుల యజమానులకు ఒక్కో పశువుకు రూ.40 వేల చొప్పున పరిహారం అందజేస్తామని తెలిపారు.

హాజీపూర్ : మండలంలోని ఘడ్‌పూర్ పంచాయతీ పరిధిలోని బబానగర్‌లో సోమవారం ఉదయం మేతకు వెళ్లిన ఒక ఎద్దు, నాలుగు ఆవులు విద్యుద్ఘాతానికి బలయ్యాయి. మండల పశు వైద్యాధికారి శాంతి రేఖ సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. కాగా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం తోనే పశువులు విద్యుద్ఘాతానికి బలయ్యాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



హాజీపూర్‌లో..

దళితబంధు అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో



నవతెలంగాణ-ఆసిఫాబాద్

దళితబంధు పథకంలో అక్రమాలకు పాల్పడ్డ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్పిఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఇంచార్జి రేగుంట కేశవరావు మాట్లాడుతూ దళితబంధు మంచి పతకమే అయినప్పటికీ ఎమ్మెల్యేలు మూడు నుండి నాలుగు లక్షల తీసుకున్నారని ముఖ్యమంత్రి చెప్పడం దారుణమన్నారు. అటువంటి ఎమ్మెల్యేల జాబితా తన దగ్గర ఉందని ప్రకటించిన ముఖ్యమంత్రి దానిని బయటపెట్టి సదరు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో దళిత బంధులో అక్రమాలు కాకుండా పటిష్ట కార్యచరణ రూపొందించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో అటువంటి ఎమ్మెల్యేలకు బిఆర్ఎస్ టికెట్ కేటాయించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగుంట మహేష్ ఎంఆర్పిఎస్ జిల్లా కోకన్వీనర్ ఏముర్ల పొశం, ఎంఎస్పి జిల్లా నాయకులు రేగుంట సాగర్, నాయకులు మాటూరి జయరాజ్, గుడిసెల పెంటయ్య, మాటూరి కుమార్, సుద్దాల మురళి, బొమ్మెన మల్లయ్య, మాటూరి నితిన్, మార్టూరి రవి, వేల్పుల విష్ణు పాల్గొన్నారు.

గోలేటిలో చదరంగం పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని చదరంగం క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫిరాజ్ రెహమాన్, బెల్లంపల్లి ఏరియా ఏజీఎం తిరుమలరావు అన్నారు. సోమవారం మండలంలోని గోలేటి టౌన్‌షిప్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ ఓపెన్ టు ఆల్ జెట్స్ టోర్నమెంటు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో చెస్ క్రీడను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి తమవంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు. అనంతరం రెబ్బెన ఎంపీపీ జుమ్మి సౌందర్య ఆనంద్, జెడ్పీటీసీ సంతోష్, గోలేటి సర్పంచ్ పోటు సుమలత శ్రీధర్‌రెడ్డి చెస్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలో సభాధ్యక్షుడిగా జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్ వ్యవహరించారు. కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కనకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్‌కుమార్, కోశాధికారి కె మల్లేష్, ఉపాధ్యక్షుడు ఉపేందర్, సింగరేణి ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం ఈర్ల రెడ్డి, చెస్ చీఫ్ ఆర్గనైజర్ రామయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న బీఓఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన నిరసన సోమవారంతో 13వ రోజుకు చేరుకుంది. కార్మికుల దినోత్సవం రోజున సైతం వీఓఏలు ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.26 వేల వేతనం చెల్లించాలని, డిమాండ్ చేస్తూ నిరసన కొనసాగిస్తున్నారు. మేడేను పురస్కరించుకొని కార్మిక జెండాను ఎగరవేశారు. సమ్మెలో వీఓఏల సంఘం అధ్యక్షుడు సాయిపవన్, ఉపాధ్యక్షురాలు సుభద్ర వీఓఏలు పాల్గొన్నారు.

గోడకూలి మహిళకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భారీ వర్షానికి గోడ కూలి ఓ మహిళకు గాయాలైన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కేఆర్కే కాలనీకి చెందిన దుర్పదబాయి(55) తన ఇంటి ప్రహరీ గోడకు ఆనుకొని నిలిచి ఉండటంతో గోడ కూలింది. దీంతో ఆమె తలకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో కుటుంబీకులు 108 వాహన సిబ్బందికి సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న వాహన ఈఎంటి కిషన్, పైలెట్ ముజాఫర్‌లు గాయపడ్డ దుర్పదబాయిని రిమ్స్‌కు తరలించారు.

జాన్సన్ నాయక్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిగా నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్న భూక్యా జాన్సన్ నాయక్‌ను పట్టణంలోని ఆరో వార్డు యూత్ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. అందరి మద్దతు కోసం గ్రామ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. అందులో భాగంగానే పట్టణంలోని యూత్ సభ్యులు స్థానిక ఉర్దూ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయకు మద్దతుగా నినాదాలు చేశారు.

జిల్లాకు వచ్చిన ఏబీవీపీ ఇందూర్ విభాగ్ పూర్వ కార్యదర్శి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆదిలాబాద్ జిల్లా పూర్వ ఇన్‌చార్జీ, ఇందూర్ విభాగ్ పూర్వ కార్యదర్శి, వనవాసి కళ్యాణ్ పరిషత్ అస్సాం ఇన్‌చార్జ్ సూర్యనారాయణ జిల్లాకు వచ్చారు. త్వరలో ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించే ఆదివాసీల భారీ బహిరంగ సభకు సంబంధించిన కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన్ని ఆదిలాబాద్‌కు చెందిన ఏబీవీపీ పూర్వ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణను పూర్వ విద్యార్థులు శాలువాతో సత్కరించారు. ఈ మేరకు సూర్యనారాయణ మాట్లాడుతూ చాలా కాలం తర్వాత ఆదిలాబాద్‌కు వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గతంలో ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కార్యదర్శిగా పని చేసిన కాలంలో జిల్లాలోని ఏబీవీపీ పని చేసిన పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా కలుసుకోని, ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ విద్యార్థులు విజయ్‌బాబు, బాలూరి గోవర్ధన్‌రెడ్డి, కందుల రవీందర్, ప్రతాప్‌రెడ్డి, పున్నారావు, వేణుగోపాల్, లోక ప్రవీణ్‌రెడ్డి మనోజ్‌రెడ్డి, వెంకట్, నాగేందర్‌గౌడ్, కార్తీక్ పాల్గొన్నారు.